బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ గురువారం 07 నవంబర్ 2024 www.balagamtv.com పేజీలు 4

## ఈ ఏడాది సైబర్ నేరాలు పెరిగాయి..

**బలగం టీవి, హైదరాబాద్**

ఈ సంవత్సరం సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాగా చదువుకున్న వాళ్లే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని చెప్పారు. 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయన్నారు. ఎన్నో సమస్యల మధ్య సైబర్ నేరగాళ్లను తెలంగాణ పోలీసులు పట్టుకున్నారని.. దాదాపు 36 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని చెప్పారు ఆనంద్. ఈ మధ్య డిజిటల్ అరెస్ట్ లు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. సైబర్ భద్రతతో పాటు సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి వ్యూహాలు, పెరుగుతున్న సైబర్ బెదిరింపులు , సైబర్ భద్రతలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్రపై చర్చించారు నిపుణులు. డిజిటల్ భద్రతపై ఆయా రంగాలోని ప్రముఖులతో హ్యాక్ సమ్మిట్ లో అవగాహన కల్పించారు. లేటెస్ట్ సైబర్ సెక్యూరిటీ సాధనాలు, సైబర్ నేరాలు ఎలా ఎదుర్కోవాలనేదానిపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, మహారాష్ట్ర అడిషనల్ డీజీపీ బ్రిజేష్ సింగ్, సిఐడి చీఫ్ శిఖా గోయల్ తదితరులు హాజరయ్యారు.



# ట్రంప్ గెలుపు

### అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్‌పై స్పష్టమైన ఆధిక్యత

**బలగం టీవి, హైదరాబాద్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ గెలుపొందారు. అధ్యక్ష పదవి చేపట్టడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 270ను దాటేశారు. స్వింగ్ రాష్ట్రాలలో ట్రంప్‌దే పైచేయి అయింది. కడపటి వార్తలు అందేసరికి ట్రంప్‌కు 280, హారిస్‌కు 224 ఎలక్టొరల్ ఓట్లు వచ్చాయి.

వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన రెండోసారి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయను న్నారు. దీంతో అమెరికా చరిత్రలో ఒకసారి అధ్యక్షుడిగా పనిచేసి, కొంత విరామం తర్వాత మళ్లీధ్యక్షుడైన గ్రోవర్ క్లీవ్‌లండ్ తర్వాత రెండో వ్యక్తిగా ట్రంప్ నిలిచారు. గ్రోవర్ 1884, 1892 ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందారు. ట్రంప్ 2016లో తొలిసారి అధ్యక్షుడిగాపనిచేశారు. పలు కీలక అంశాలు ట్రంప్ విజయానికి దోహదపడ్డాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ, అక్రమ వలసలు వంటి పలు అంశాల్లో ట్రంప్ వైఖరి ఓటర్లను ఆకర్షించినట్లు తెలుస్తోంది.

### ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం..

ట్రంప్-280
కమలా హారిస్-224

**టంప్ నెగ్గిన రాష్ట్రాలు**
అలబామా 9, ఆర్కాన్సాస్ 6, ఫ్లోరిడా 30, జార్జియా 16, అయోవా 6, ఐడహెూ 4, ఇండియానా 11, కాన్సస్ 6, కెంటకీ 8, లూసియానా 8, మైన్ 1, మిస్సోరి 10, మిసిసిపి 6, మోంటానా 4, నార్త్ కరోలినా 16, నార్త్ డకోటా 3, నెబ్రాస్కా 4, ఒహాయో 17, ఓక్లహెూమా 7, పెన్సిల్వేనియా 19, సౌత్ కరోలినా 9, సౌత్ డకోటా 3, టెన్నెసీ 11, టెక్సాస్ 40, యుటా 6, వెస్ట్ వర్జీనియా 4,వయోమింగ్ 3, విస్కాన్సిన్ 10

**కమలా హారిస్ గెలిచిన రాష్ట్రాలు**
కాలిఫోర్నియా 54, కొలరాడో 10, కనెక్టికట్ 7, డీసీ 3, డెలవేర్ 3, హవాయి 4, ఇల్లినోయిా 19, మసాచుసెట్స్ 11, మేరీల్యాండ్ 10, మైన్ 1, మిన్నెసోటా 10, నెబ్రస్కా 1, న్యూహ్యాంప్‌షైర్ 4, న్యూజెర్సీ 14, న్యూమెక్సికో 5, న్యూయార్క్ 28, ఓరెగాన్ 8, రోడ్ ఐల్యాండ్ 4, వర్జీనియా 13, వెర్మాంట్ 3, వాషింగ్టన్ 12

## అమెరికా ఎప్పుడూ ఇలాంటి విజయాన్ని చూడలేదు

- ఇక అమెరికా ప్రజల గురించి పోరాడుతా
- విజయోత్సవ సభలో ట్రంప్

మిగితా 3వ పేజీలో



## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

**బలగం టీవి, హైదరాబాద్**

రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. బుధవారం ఈ భేటీలో సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, నేటి నుంచి ప్రారంభమైన కులగణన వివరాలను గవర్నర్‌కు సీఎం వివరించారు. ఈ ప్రక్రియకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, సర్వే తీరు, పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు అందించారు.కులగణన అంశంతో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. సమగ్ర సర్వేను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ ఆహ్వానించారు.

# వ్యసనాలకు బానిసలైతే జీవితాలు నాశనం

- మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి
- నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం
- ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి



**బలగం టీవి, హైదరాబాద్**

వ్యసనాలకు బానిసలైతే జీవితాలు నాశనమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రెండో విడతగా మరికొన్ని నియోజకవర్గాలకు మంజూరు చేయబోతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినీ విద్యార్థుల డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంపుతో పాటు విద్యా వ్యవస్థ ప్రక్షాళన వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి రోజున 15 వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం చేపట్టబోతున్నట్టు ప్రకటించారు. ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల నుంచి మహాత్మా జ్యోతిబా పూలే, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పాఠశాల, కళాశాల విద్యార్థులు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వారితో ముఖాముఖి మాట్లాడారు.

విద్యా రంగంలో చేపట్టిన సమూల మార్పులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతోనే డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని చెబుతూ విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ, 21 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వచ్చే విద్యా సంవత్సరంలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం అని తెలిపారు.

చదువుతో పాటు నైపుణ్యత ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్పు... క్రీడల పట్ల కూడా విద్యార్థులను ప్రోత్సహించాలి. ఒలింపిక్స్ క్రీడలు లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే లక్ష్యం అన్నారు. ఈనాటి విద్యార్థినీ విద్యార్థులంతా భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు, ఎంపీలు పోరిక బలరాం నాయక్ గారు, రామసహాయం రఘురాంరెడ్డి గారు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు, ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

## భారీ కుంభకోణానికి ప్లాన్




- పొంగులేటి అనుకూల కంపెనీకి మూసీ కాంట్రాక్ట్ ఎలా ఇస్తారు
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేఘా సంస్థకు రాష్ట్రంలోని ప్రాజెక్టులను కట్టబెడుతున్నారు
- కాంగ్రెస్ అవినీతిపై కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవి, హైదరాబాద్**

భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తెరతీసిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి భారీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల ముందుకు వాస్తవాలు చెబుతానని.. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ అవినీతిపై ఏం చేస్తుందని ప్రశ్నించారు.

బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. "సాగునీటి రంగంలో కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కాళేశ్వరం కట్టారు. వాయు వేగంతో తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ నిర్మించారు' అని కేటీఆర్ గుర్తుచేశారు. 'రేవంత్ రెడ్డి తీరు రోజుకో మాట ఉంటుంది. ప్రతిపక్ష నాయకుడిగా.. ముఖ్యమంత్రిగా మాట్లాడి దానికి విరుద్ధంగా పనులు చేస్తున్నాడు. మేఘా ఇంజనీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని తిట్టిపోసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ కంపెనీపై చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టులు ఎందుకు అప్పగిస్తున్నారు?' అని కేటీఆర్ ప్రశ్నించారు.. 'హైదరాబాద్‌కు నీళ్ల తెచ్చేందుకు సుంకిశాల ప్రాజెక్ట్ చేపడితే రేవంత్ ప్రభుత్వం పట్టించుకోలేే. సుంకిశాలలో మేఘా కంపెనీ తీవ్ర నిర్లక్ష్యం కారణంగా కూలిపోతే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని అన్నారు. సుంకిశాల ఘటనలో మేఘా సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కమిటీ రిపోర్ట్ ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేఘా సంస్థకు రాష్ట్రంలోని ప్రాజెక్టులను కట్టబెడుతున్నారు. సుంకిశాల ప్రాజెక్ట్ విషయంలో మేఘా సంస్థపై చర్యలు తీసుకొని కాంట్రాక్ట్ రద్దు చేయాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా పెద్ద కుంభకోణమేనని సంచలన ఆరోపణలు చేశారు.

కాళేశ్వరం నీళ్లను గండిపేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట, దీనికోసం ? 5,500 కోట్లు ఖర్చు చేస్తారట.. ఇది మరో కుంభకోణమని ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు ?11 వందల కోట్లతో అన్ని సిద్ధం చేశామని అన్నారు. కానీ, పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని ?5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు.

ఐఏఎస్ అధికారులు రిస్కు తీసుకోవద్దని కేటీఆర్ సలహా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే తాము అధికారంలోకి వచ్చాక విచారణ ఎదుర్కోవలసి ఉంటుందని, ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా తమకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారన్నారు. దాన్ని కూడా మేఘాకు ఇవ్వడానికి సిద్ధం చేసుకున్నారని

మిగితా 2వ పేజీలో

## కేశవాపురం రిజర్వాయర్ కాంట్రాక్ట్ రద్దు

- జీవో జారీ చేసిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్మెంట్ ఇంజనీరింగ్ విభాగం

మిగితా 3వ పేజీలో




## స్వయం సహాయక సంఘాలకు రూ. 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**బలగం టీవి, హైదరాబాద్**

స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజా భవన్లో బుధవారం జరిగిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయన్నారు. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలని.. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలన్నారు. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉందన్నారు. హైదరాబాద్‌లో రూ. 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వమే బస్సులు కొనుగోలు చేసి వారికి లీజుకు ఇవ్వాలని ఆలోచన సైతం చేస్తున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, మధ్యతర పరిశ్రమక పార్కులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. బ్యాంకర్లు విశాలా దృక్పథం గొప్ప హృదయంతో సహకరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు 12 వేల కోట్ల పైగా టర్నోవర్ చేస్తున్నారు.. ఇదే సమయంలో గిరిజన ప్రాంతాల్లోని సంఘాలు సుమారు 200 కోట్ల వరకు తీసుకున్న రుణాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. వారు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం లేదంటే వన్ టైం సెటిల్మెంట్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

- ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు సర్వేను ప్రారంభించారు. మొదటి మూడు రోజులపాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నెంబరు,

మిగితా 2వ పేజీలో




## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**బలగం టీవి, హైదరాబాద్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయికుంట లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 12 మంది పదవ తరగతి విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్తే బుదవారం ఉదయం హాస్టల్‌లో అల్పాహారం తిని పాఠశాలకు వెళ్లగా కొంతమంది విద్యార్థినులు వాంతులు చేసుకున్నారు. ఒక్కొక్కరుగా 12 మంది వాంతులు చేసుకోవడంతో వెంటనే ఉపాధ్యాయులు వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ సైతం స్పందించి వెంటనే ఆసుపత్రిలో ఉన్న విద్యార్థినులను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. కాగా, హాస్టల్‌లో అల్పాహారం తిన్న తరువాతనే వాంతులు అయినట్లు విద్యార్థినులు ఆరోపిస్తుండగా.. అల్పాహారం నాణ్యతగానే ఉన్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

## నేడు ఉచిత చేప పిల్లల విడుదల..

- రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య

**బలగం టీవి , సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేర్ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి వద్ద నీటిలో 70 నుంచి 100 ఎంఎం పొడవు గల ప్రభుత్వం ద్వారా ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నామని జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.



## నూతన తహసీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బలగం టీవీ , బోయినిపల్లిబీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి తహశీల్దార్ గా కె.నారాయణ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి, పూల బొకె అందజేసి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యం విక్రయించాలి..

- రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్

**బలగం టీవి , రాజన్న సిరిసిల్ల :**

రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల, నేరెళ్ల, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల, పెద్ద బోనాల, ముష్టిపల్లిలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యం కాంటా వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్ మాట్లాడుతూ .రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామనిఅన్నారు . జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆద్వర్యంలో ఇప్పటికే 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆద్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని అన్నారు .

### స్టాంప్పింగ్ వేయాలి..

కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి ధాన్యం బస్తాలపై సెంటర్ పేరు సరిగ్గా కనిపించేలా ముద్ర వేయాలని ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాల పై వేసిన స్టాంపు లు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వచ్చే రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలని అన్నారు



. ఎవరూ ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉన్న గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, మెప్మా డీఎంసీ రాజేశం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించండి




- రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎల్ రాంరెడ్డి

**బలగం టీవీ , సిరిసిల్ల :**

తెలంగాణ ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీ ఆర్టీసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ ఎల్ రాంరెడ్డి అన్నారు మంగళ వారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాంరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, సామూహిక నిరాహార దీక్షలు చేస్తున్న, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు.సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమాలకు జాయింట్ యాక్షన్ కమిటీ శ్రీకారం చుట్టిందని అన్నారు .

ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గెజిట్ విడుదల అయినందున అపాయింటెడ్ డేట్ ప్రకటించి జీవో విడుదల చేయాలని, ట్రేడ్ యూనియన్లను పునరుద్దరించేసి, 2021 వేతన సవరణ చేయాలన్నారు. 2017 వేతన సవరణ ఎరియర్స్ ఇస్తూ అలవెన్సును పెంచి, ప్రైవేటు బస్సులు రద్దు చేస్తూ, ఆర్టీసికి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని అన్నారు . కొత్త నియామకాలు చేపట్టి,మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతినెల 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలన్నారు.మహాలక్ష్మి మహిళా ప్రయాణీకులకు జీరో టికెట్ బదులు, ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని,ప్రభుత్వ జీవో నెం.30 లో పేర్కొనబడిన ఉత్తర్వుల ప్రకారం ఆర్టీసి ఉద్యోగులకు కూడా వయసు పరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో చైర్మన్ లక్ష్మణ్, జి.పి సింగ్, సభ్యులు పి దేవయ్య, ప్రకాష్, శ్రీనివాస్, రఘు నాయక్, మదన్, గణేష్, బి. శ్రీనివాస్, శ్రీహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే..

- కాంగ్రెస్ పాలనలో గురుకులాలు నిర్వీర్యం..
- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్

**బలగం టీవీ , సిరిసిల్ల**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం గిరిజన విద్యార్థునుల ప్రాణం మీదకు తెచ్చింది అని, రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో పదుల సంఖ్యలో గురుకులాల్లో అనేక సంఘటన జరిగాయని, కొన్ని గురుకులాల్లో పాముకాటుతో విద్యార్థులు మరణించడం,కొన్ని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు అని అన్నారు. అనేక సంఘటన వల్ల సంక్షేమ హాస్టల్ అంటేనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయపడుతున్నారు అని అన్నారు.

నిన్నటికి నిన్న కొమురం భీం జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని, ముగ్గురు విద్యార్థులను నిమ్స్ లో చేర్పించాగా ఒక విద్యార్థిని వెంటిలేటర్ పై ఉంది అని అన్నారు.బడిలో పాఠాలు వినాల్సిన విద్యార్థులు ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉండటం అత్యంత బాధాకరం అని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో గురుకులాల్లో ఏ ఒక్క చిన్న సంఘటన జరగకుండా, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ సాంఘిక సంక్షేమ హాస్టలను బలోపేతం చేయడానికి కృషి చేయడం జరిగిందిఅని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా విద్యా వ్యవస్థను గాలికి వదిలేసి, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందిఅని అన్నారు.

విద్యార్థుల గురించి వారి సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కొత్తగా 1023 గురుకులాలు ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసి విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టింది అని అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి తిట్ల దండకం మానేసి,విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని లేకపోతే బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ సికిందర్, ఎస్ కే బాబా, మెట్టెల సాయి, దీపక్,వలబోజు రమణచారి,కణుకుంట్ల వెంకట రమణ,గాజుల మనిదీప్, గుజ్జే తరుణ్,రాచమల్లు మోహన్ , ఆశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు, సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చింది.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య,పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర, శ్రీలత, అనుముల శిరీష మరియు గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా సిలువేణి మల్లేశం

**బలగం టీవీ , సిరిసిల్ల**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా సిలువేణి మల్లేశంను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ బీసీ లకు విద్య, ఉద్యోగం, రాజకీయలలో అన్యాయం జరుగుతుంది అని అన్నారు.బీసీ ల హక్కులకోసం పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బైరాగోని గోపి గౌడ్ ,కార్యదర్శి ఎడ్ల నరేందర్ నాయకులు సర్వొద్దీన్, దేవయ్య,యాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించారు.

**సర్వేపై ఎలాంటి అపోహలు వద్దు : మంత్రి పొన్నం ప్రభాకర్**

సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వే నిర్వహణకు రూ. 150 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, అలాగే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వ తేదీ వరకు సర్వే జరుగుతుందని తెలిపారు. సర్వే పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక కోటి 17 లక్షల 44 వేల ఇండ్లు సర్వే చేయడానికి 88 వేల ఎన్యూమరేటర్లను నియమించినట్టు తెలిపారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు 150 ఇండ్లు కేటాయించారన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవిష్యత్‌లో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వేతో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బందులు కలగవని, ఈ సర్వే భవిష్యత్తులో అందరికీ న్యాయం జరిగే విధంగా దోహదపడుతుందన్నారు. ఈ సర్వేతో రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారు. సుహృద్భావ వాతావరణంలో సర్వే జరగాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రజలను భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడదని, అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వేకు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారీ కుంభకోణానికి ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని, ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని పేరుపెట్టిన మీరు ఆ సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ప్రజలకు ముందే వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా పోతాయని హెచ్చరించారు.

హైదరాబాద్‌కు నీళ్లు తీసుకురావటానికి సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం, మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని అన్నారు. సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజన్స్ కారణంగా రిటైనింగ్ వాల్ కూలిపోయిందని తెలిపారు. ఈ విషయాన్ని అసలు బయటకు తెలియకుండా ముఖ్యమంత్రి సహా ప్రభుత్వం దాచి పెట్టిందని మండిపడ్డారు. ఎందుకు దాచి పెట్టారో చెప్పాలంటూ గతంలోనే డిమాండ్ చేశానని ఆయన గుర్తు చేశారు.

మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి మూసీ కాంట్రాక్ట్ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయాన్ని అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా? అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు .

## కేటీఆర్ ఆరోపణలను ఖండించిన జలమండలి

**బలగం టీవి, హైదరాబాద్**

సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిన ఘటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను జలమండలి ఖండించింది. సుంకిశాల కాంట్రాక్టు సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని విచారణ కమిటీ చెప్పినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదంటూ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేసింది. ఈ ఘటనలో జలమండలితోపాటు ప్రత్యేకంగా రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరిపిందని స్పష్టం చేసింది. నిర్దేశించిన సమయంలో కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేదని, ఆ కారణంగా కాంట్రాక్టు సంస్థకు నోటీసులు ఇవ్వాలని ప్రభుత్వానికి కమిటీ సిఫారసు చేసినట్లు జలమండలి వెల్లడించింది. అలాగే కమిటీ పూర్తి నివేదిక ఆధారంగా కాంట్రాక్టు సంస్థపై తదుపరి చర్యలు ఉంటాయని జలమండలి పేర్కొంది. కాళేశ్వరం నీళ్లను గండిపేటలో కలిపి మూసీలోకి పంపించడానికి రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇది మరో కుంభకోణమంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టింది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు పునరుజ్జీవం కల్పించేందుకే మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి గోదావరి ఫేజ్-2 పథకాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపింది. రూ.1100 కోట్లతో కొండ పోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు జలమండలి ఇప్పటి వరకు ఎలాంటి అంచనాలు రూపొందించలేదని స్పష్టం చేసింది.

## డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

**బలగం టీవి, హైదరాబాద్**




అగ్రరాజ్యం అమెరికాకు 47 వ అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. "చారిత్రాత్మక ఎన్నికల్లో విజయాన్ని సొంతం చేసుకున్న నా ప్రియ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నకు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాలం విజయాలను మీరు నిర్మించేటప్పుడు, భారత్-యూఎస్ సమగ్ర గ్లోబల్, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మా సహకారాన్ని పునరుద్ధరించడానికి నేను ఎదురు చూస్తున్నాను" అంటూ మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## జైలు నుంచి భాను కిరణ్ విడుదల

- మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు

**బలగం టీవి, హైదరాబాద్**

2011లో సంచలనం రేపిన మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదలయ్యారు. చంచల్‌గూడ జైలులోనే ఆయన సుమారు 12 ఏండ్ల పాటు ఉన్నాడు. సీఐడీ ఆమ్స్ యాక్ట్ కేసులో భాను కిరణ్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గురువారం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు.

సూరీ హత్యకేసులో భాను కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. న్యాయస్థానం విచారణ చేపట్టి భాను కిరణ్‌కు శిక్షను విధించింది. తాను దాదాపుగా 12ఏళ్ల నుంచి శిక్షను అనుభవిస్తున్నానని భాను కిరణ్ బెయిల్ మంజూరు చేయాల్సిందిగా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానిక కోర్టులోనే ఈ కేసును పరిష్కరించుకోవాలని తెలిపింది. ఈ మేరకు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయగా న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. భాను కిరణ్? జీవిత ఖైదుపై విచారణ నవంబరు 11వ తేదీన కోర్టు ముందుకు రానుంది.

# అమెరికా ఎప్పుడూ ఇలాంటి విజయాన్ని చూడలేదు




- **విజయోత్సవ సభలో ట్రంప్**

**బలగం టీవీ, హైదరాబాద్**

అమెరికా ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్.. విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీకి 315 సీట్లు రాబోతున్నాయని ట్రంప్ జోస్యం చెప్పారు. గత 4 ఏళ్లలో జరిగిన పరిస్థితుల నుంచి అమెరికా కోలుకునేందుకు ఈ విజయం దోహదపడుతుందని తేల్చి చెప్పారు. అమెరికా ప్రజలకు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. అమెరికా ఫస్ట్ అనేది తన నినాదం అని డొనాల్డ్ ట్రంప్ మరోసారి తేల్చి చెప్పారు. అమెరికన్లకు సువర్ణ యుగం రాబోతుందని పేర్కొన్న ట్రంప్.. ఈ ఎన్నికల యుద్ధంలో రిపబ్లికన్లు గొప్ప పోరాటం చేశారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు చేపట్టిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమమని తెలిపారు. ఈ గొప్ప విజయం దక్కిన సందర్భంగా దేశ ప్రజలకు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

ఇక నుంచి అమెరికా ప్రజలు, కుటుంబాల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. రిపబ్లికన్లను విమర్శించే వారి విమర్శలు తప్పని నిరూపించారని పేర్కొన్నారు. అడ్డంకులను అధిగమించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసినట్లు వివరించారు. ఈ విజయం కోసం కష్టపడిన వారికి తగిన ప్రతిఫలం ఉంటుందని చెప్పారు. ఇక ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలను ఆపి, అమెరికాను గ్రేటెస్ట్‌గా మార్చడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తానని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లో సరిహద్దుల సమస్యను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చట్టబద్ధంగా ఇతర దేశాల వారు అమెరికాలోకి రావాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన భార్య మెలానియాకు కృతజ్ఞతలు చెప్పిన ట్రంప్.. ఆమె రాసిన పుస్తకం ప్రజాదరణ పొందిందని తెలిపారు.

ఈ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్‌ను ఎంపిక చేయడం గొప్ప విషయం అని ప్రశంసలు గుప్పించారు. కాబోయే ఉపాధ్యక్షుడు వాన్స్, ఆయన భార్య ఉషా వాన్స్‌కు అభినందనలు చెప్పారు. ఈ సందర్భంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ట్రంప్ ప్రస్తావించారు. ప్రజలు ప్రకృతి వైపరీత్యంలో చిక్కుకున్నపుడు.. వారిని రక్షించే చర్యల్లో భాగంగా ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ ఎంతో సహాయం చేసిందని తెలిపారు. ఈ సభకు డొనాల్డ్ ట్రంప్, సతీమణి మెలానియా ట్రంప్, చిన్న కుమారుడు బారన్ ట్రంప్‌తో కలిసి వచ్చారు.

# కేశవాపురం రిజర్వాయర్ కాంట్రాక్ట్ రద్దు



**బలగం టీవీ, హైదరాబాద్**

గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్ కు.. అక్కడి నుంచి హైదరాబాద్ కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం డిజైన్ చేసిన ఈ డొంక తిరుగుడు పనులను విరమించుకుంది. మెఘా ఇంజనీరింగ్? కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్మెంట్ ఇంజనీరింగ్ విభాగం జీవో జారీ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవపురం రిజర్వాయర్, అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుంది. అదే ఖర్చుతో.. గోదావరి ఫేజ్ 2 స్కీమ్ ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. హైదరాబాద్ కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్, అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవపురం చెర్వు నింపుతారు. కేశవపురం చెర్వును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ గా నిర్మిస్తారు. అక్కడి నుంచి ఘన్?పూర్? మీదుగా హైదరాబాద్ కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేయాల్సి ఉంది. ఆరేండ్లయినా ఈ పనులు ప్రారంభం కాలేదు. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదు. పనులు ఆగిపోయాయి. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను దక్కించుకున్న మెఘా కంపెనీ ఈ పనులు చేపట్టకుండా వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని, 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటివరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గోదావరి నీటిని హైదరాబాద్ కు తరలించేందుకు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలిగిపోనున్నాయి. కేశవాపురం రిజర్వాయర్ నిర్మాణానికి అయ్యే ఖర్చు తగ్గిపోతుంది. అక్కడ ఆదా అయ్యే ఖర్చుతో ఇంతకాలం నిర్లక్ష్యానికి గురైన ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ రిజర్వాయర్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తాయి.

కొత్త రూట్ ప్రకారం.. కొండపోచమ్మసాగర్, కేశవపురం జోలికి వెళ్లకుండా.. అటువైపు దారి మళ్లించకుండా.. నేరుగా మల్లన్నసాగర్ నుంచి ఘన్పుర్.. అక్కడి నుంచి హైదరాబాద్ తాగునీటికి 10 టీఎంసీలు, జంట జలాశయాలకు మరో 5 టీఎంసీలు పంపింగ్ చేస్తారు. 15 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యమున్న కొండపోచమ్మసాగర్ తో పోలిస్తే 50 టీఎంసీల కెపాసిటీ ఉండే మల్లన్నసాగర్ లో నీటి లభ్యత ఎక్కువ. స్లూయిస్ లెవెల్ ప్రకారం.. కొండపోచమ్మ సాగర్ లో 8 టీఎంసీల నీళ్లుంటే తప్ప నీటిని పంపింగ్ చేయటం కుదరదు. అదే మల్లన్నసాగర్ లో డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని పంప్ చేసుకునే వీలుంటుంది. అందుకే కొండపోచమ్మసాగర్ కు బదులుగా నేరుగా మల్లన్నసాగర్ ను సోర్స్ గా వాడుకునేలా రాష్ట్ర ప్రభుత్వం పాత ప్రాజెక్టుకు మార్పులు చేసింది. పాత ప్రాజెక్టు ప్రకారం హైదరాబాద్ కు తాగునీటిని సరఫరా చేసేందుకు అక్కారం, మర్కూర్, కొండపోచమ్మసాగర్, బోమ్మరాసిపేట, ఘన్పూర్ వద్ద మొత్తం 5 చోట్ల నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. కొత్త ప్లాన్ ప్రకారం మల్లన్నసాగర్, ఘన్పూర్.. కేవలం 2 చోట్ల నీటిని పంపింగ్ చేస్తే సరిపోతుంది. అయిదు చోట్ల పంపింగ్ చేసే బదులు 2 చోట్ల పంపింగ్ చేయటం, మిగతా చోట్ల గ్రావిటీతో నీటి సరఫరా జరిగే వీలుంది. దీంతో ఖర్చుతో పాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ భారం తగ్గుతుంది. అంతమేరకు కరెంటు ఛార్జీల భారం కూడా తగ్గుతుంది. పాత ప్రాజెక్టులో పైపులైన్ పొడవు కేవలం 71.9 కిలోమీటర్లు. ఇప్పుడు ఉస్మాన్ సాగర్ వరకు దాదాపు రూ.162 కిలోమీటర్ల మేరకు ప్రాజెక్టును పొడిగించనుంది. దీంతో గ్రేటర్ సిటీ విస్తరణకు అనుగుణంగా ప్రజల తాగునీటి అవసరాలు తీరనున్నాయి. ఇప్పుడు గోదావరి, కృష్ణా నుంచి హైదరాబాద్ తాగునీటికి అందిస్తున్న ఖర్చు ఒక కిలో లీటర్ ఒక రోజుకు రూ.48 వరకు ఖర్చు అవుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఒక కేఎల్‌డీకి కేవలం రూ.4 ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్లో గోదావరి జలాలను నింపాలనే రాష్ట్ర ప్రభుత్వ భారీ సంకల్పం నెరవేరనుంది.

# సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయి

- **హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్**

**బలగం టీవీ, హైదరాబాద్**

ఈ సంవత్సరం సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాగా చదువుకున్న వాళ్లే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని చెప్పారు. 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయన్నారు. ఎన్నో సమస్యల మధ్య సైబర్ నేరగాళ్లను తెలంగాణ పోలీసులు పట్టుకున్నారు.. దాదాపు 36 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని చెప్పారు. ఈ మధ్య డిజిటల్ అరెస్ట్ లు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. నేరాల కట్టడిలో తెలంగాణ పోలీసులు చురుగ్గా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. ఎన్నో సమస్యల మధ్య సైబర్ నేరగాళ్లను తెలంగాణ పోలీసులు పట్టుకున్నారని గుర్తు చేశారు. సైబర్ నేరాల కట్టడి, లేటెస్ట్ సైబర్ సెక్యూరిటీ సాధనాలు, సైబర్ నేరాలు ఎలా



ఎదుర్కోవాలనేదానిపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, మహారాష్ట్ర అడిషనల్ డీజీపీ బ్రిజేష్ సింగ్, సిఐడి చీఫ్ శిఖా గోయల్ తదితరులు హాజరయ్యారు.

## విజయ్ మద్దూరి విచారణ

**బలగం టీవీ, హైదరాబాద్**



జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసులో పోలీసుల విచారణ ముగిసింది. కొన్ని రోజులుగా విచారణకు హాజరుకాని విజయ్ మద్దూరి బుధవారం హాజరయ్యారు. దాదాపుగా నాలుగు గంటల పాటు విజయ్ మద్దూరిని పోలీసులు విచారణ చేశారు. జన్వాడ ఫామ్ హౌస్ కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్‌పాకాలకు విజయ్ స్నేహితుడు. ప్రస్తుతం విజయ్ మద్దూరిని పోలీసులు ఈ వ్యవహారంలో విచారించారు. ఫామ్ హౌస్ పార్టీలో పాల్గొన్న విజయ్ మద్దూరి సాంపిల్స్‌ను పరీక్షించగా ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు తేలింది.

మాదకద్రవ్యాలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు సరఫరా చేశారు? ఇప్పటివరకు ఎన్నిసార్లు మాదకద్రవ్యాలు తీసుకున్నారు? అనే కోణంలో పోలీసులు విజయ్ మద్దూరిని ప్రశ్నించినట్టు తెలిసింది. గతంలో రాజ్‌పాకాల ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పిన పలు సమాధానాల ఆధారంగా కూడా విజయ్ మద్దూరికి పోలీసులు పలు ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం మోకిల పోలీస్‌స్టేషన్ నుంచి విజయ్ మద్దూరి వెళ్లిపోయారు.

## జమ్మూకశ్మీర్ ప్రత్యేక హొదా పునరుద్ధరణకు అసెంబ్లీలో తీర్మానం

**బలగం టీవీ, శ్రీనగర్**

పూర్వపు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ కోసం ఎన్నికైన ప్రతినిధులతో చర్చలు జరపాలని కేంద్రాన్ని కోరుతూ జమ్మూ కాశ్మీర్ శాసనసభ బుధవారం తీర్మానం ఆమోదించింది. దీనిపై బీజేపీ సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు. వారు తీర్మానం ప్రతులను చించివేసి, స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతోస్పీకర్ సభను మరునాటికి వాయిదా వేశారు.

ప్రత్యేక హొదాను 'ఏకపక్షంగా తొలగించడం'పట్ల 'ఆందోళన' కూడా వ్యక్తం చేసిన తీర్మానాన్ని ఎటువంటి చర్చా లేకుండానే ఆమోదించారు. గందరగోళ దృశ్యాల మధ్య స్పీకర్ మూజువాణి ఓటు నిర్వహించారు. తీర్మానానికి ఆమోద ముద్రతో తమ మేనిఫెస్టో వాగ్దానాల్లో ఒకదానిని అమలు పరిచామని అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) వెల్లడించింది. 'అసెంబ్లీ తన పని చేసింది' అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చెప్పారు. పిడిపి, పీపుల్స్ కాన్ఫరెన్స్, సిపిఐ (ఎం) సభ్యులు మూజువాణి వోటు సమయంలో తీర్మానాన్ని సమర్థించారు. అనేక రాజకీయ పార్టీలు తీర్మానం ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేయగా, ఇది 'అర్థమనస్కమైన' యత్నమని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ అన్నారు. తీర్మానాన్ని 'ఇంకా మెరుగైన రీతిలో' రూపొందించి ఉండవలసిందని ఆమె అన్నారు.

జెకె ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 'జమ్మూ కాశ్మీర్ అస్తిత్వాన్ని, సంస్కృతిని. ప్రజల హక్కులను పరిరక్షించిన ప్రత్యేక ప్రతిపత్తి, రాజ్యాంగ గ్యారంటీలను ఈ శాసనసభ పునరుద్ఘాటిస్తోంది, వాటిని ఏకపక్షంగా తొలగించడం పట్ల సభ ఆందోళన వ్యక్తం చేస్తోంది' అని తీర్మానం తెలియజేసింది.

## 'రాజకీయ లబ్ధికోసం కులగణన

- **బీజేపీఎల్పీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**బలగం టీవీ, హైదరాబాద్**

కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కేవలం రాజకీయ లబ్ధికోసం కులగణన చేస్తున్నారని బీజేపీఎల్పీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా?. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన మీరు ఎందుకు అమలు చేయడం లేదు?. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీ మంత్రులున్నారు?.. ముఖ్యమంత్రి చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు.

## ఐపీఎల్ వేలంలో
# పేర్లు నమోదు చేసుకున్నది వీరే..



**బలగం టీవీ, హైదరాబాద్**

మరికొన్ని రోజుల్లోనే జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఐపీఎల్ మెగా వేలంలో మొత్తం 1,574 మంది క్రికెటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. కానీ నిర్వాహకులు అధికారికంగా జాబితా విడుదల చేయలేదు. అయితే ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో వెబ్‌సైట్ ఐపీఎల్ వేలంలో పేర్లు నమోదు చేసుకున్న వారి వివరాలను వెల్లడించింది

ఐపీఎల్ మెగా వేలంలో మొత్తం 1,574 మంది క్రికెటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 1,165 మంది భారతీయ ఆటగాళ్లు కాగా, 409 మంది విదేశీ క్రికెటర్లు ఉన్నారు. ఇందులో 320 క్యాప్డ్ ప్లేయర్లు, 1,224 అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, 30 మంది అసోసియేట్ దేశాల ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలతో సంప్రదింపుల తర్వాత ఆటగాళ్ల జాబితాను తగ్గించనున్నారు.

రికార్డు స్థాయి ధరకు ఫ్రాంచైజీలు కొనుగోలు చేస్తాయని భావిస్తున్న స్టార్ ప్లేయర్లు రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో తమ పేర్లను లిస్ట్ చేసుకున్నారు. ఇక రాజస్థాన్ రాయల్స్ విడుదల చేసిన రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ కూడా రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ బేస్ ధరలో పేర్లు నమోదు చేసుకున్న ఆటగాళ్ల జాబితాలో జేమ్స్ ఆండర్సన్, ఖలీల్ అహ్మద్, దీపక్ చాహర్, వెంకటేష్ అయ్యర్, అవేష్ ఖాన్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టీ నటరాజన్, దేవదత్ పడిక్కల్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, ఉమేష్ యాదవ్ కూడా ఉన్నారు. గత ఐపీఎల్ వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ రికార్డు స్థాయిలో రూ.24.50 కోట్లకు కొనుగోలు చేసిన స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ కూడా ఈ కేటగిరిలోనే పేరు నమోదు చేసుకున్నాడు.

ఇక రూ.75 లక్షల బేస్ ప్రైస్ కేటగిరిలో టీమిండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ ఉన్నాడు. పృథ్వీ షా కూడా ఈ కేటగిరిలో పేర్పు లిస్ట్ చేసుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటుతున్న చాలా మంది ప్లేయర్ల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇంగ్లండ్ దిగ్గజం జేమ్స్ అండర్సన్ రూ.1.25 కోట్ల బేస్ ధరతో తన పేరుని రిజిస్టర్ చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలం నవంబర్ 24, 25 తేదీల్లో జరగనుందని బీసీసీఐ మంగళవారం ప్రకటించిన విషయం తెలిసిందే. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నిర్వహించనున్నట్టు తెలిపింది.



# టాప్ 10లోకి రిషబ్ పంత్

**బలగం టీవీ, హైదరాబాద్**

తాజాగా విడుదలైన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్‌-10లోకి దూసుకొచ్చాడు టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్. ఈ ర్యాంకింగ్స్‌లో అతడు ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే విరాట్ కోహ్లీ మాత్రం ఎనిమిది స్థానాలు దిగజారి టాప్‌-20 ర్యాంకింగ్స్ నుంచి నిష్క్రమించాడు. ఈ ర్యాంకింగ్స్‌లో అతడు ప్రస్తుతం 22వ స్థానానికి పరిమితమయ్యాడు.మరోవైపు 2014 డిసెంబరు తర్వాత విరాట్ ఇలా టాప్‌-20 నుంచి కిందికి దిగజారిపోవడం ఇదే తొలిసారి. ఇక టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెండు స్థానాలు దిగజారి 26వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ మాత్రం ఒక స్థానం కోల్పోయి నాలుగో పొజిషన్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన పోరులో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు స్కోర్ చేసిన గిల్, ఈ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలను మెరుగుపరుచుకుని 16వ స్థానానికి చేరుకున్నాడు. మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 82 పరుగులు స్కోర్ చేసిన న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ తాజా ర్యాంకింగ్స్‌లో ఎనిమిది స్థానాలు ఎగబాకి ఏడో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇంగ్లాండ్ ప్లేయర్స్ జో రూట్, హ్యారీ బ్రూక్, అలాగే న్యూజిలాండ్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ టాప్ 3 పొజిషన్స్‌ను కైవసం చేసుకున్నారు.

ఇదిలా ఉండగా, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానానికి పడిపోగా, రవీంద్ర జడేజా రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఆరో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే వాషింగ్టన్ సుందర్ మాత్రం ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని 46వ స్థానానికి చేరుకున్నాడు. కగిసో రబాడ, జోష్ హేజిల్‌వుడ్ వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ స్థానానికి చేరుకున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా టాప్‌లో ఉన్నాడు.

# మళ్లీ కెప్టెన్‌గా వార్నర్

**బలగం టీవీ, హైదరాబాద్**

ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ డేవిడ్ వార్నర్ సిడ్ని థండర్ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ ప్రకటించింది. ఇటీవల వార్నర్‌పై ఉన్న కెప్టెన్సీ నిషేధాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఎత్తివేయడం వల్ల, ఆరేళ్ల తర్వాత మళ్లీ సారథిగా జట్టును నడిపించడనున్నాడు. దీంతో 2024 బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్ని థండర్ జట్టుకు వార్నర్ కెప్టెన్‌గా వ్యవహరించడనున్నాడు.అయితే తనను కెప్టెన్‌గా ప్రకటించడంపై వార్నర్ స్పందిచాడు. తన పేరు పక్కన కెప్టెన్ అనే ట్యాగ్ ఉండడం అద్భుతంగా అనిపిస్తోందని వార్నర్ అన్నాడు. యంగ్ ప్లేయర్లతో తన అనుభవాలను షేర్ చేసుకోవడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు సిడ్ని థండర్స్ అఫీషియల్ వెబ్‌సైట్‌లో చెప్పాడు. కాగా, 2024 బిగ్‌బాష్ లీగ్ డిసెంబర్ 15న ప్రారంభం కానుంది. ఇక ఈ లీగ్‌లో కెప్టెన్‌గా రాణిస్తే, 2025 ఐపీఎల్‌లోనూ వార్నర్‌కు జట్టు పగ్గాలు చేపట్టే ఛాన్స్ వస్తుంది.






# ‘స్పిరిట్’ పనుల్లో బిజీగా ఉన్నాం : నిర్మాత

**బలగం టీవీ, హైదరాబాద్**

రెబల్ స్టార్ ప్రభాస్ లీడ్ రోల్‌లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూపొందిచనున్న చిత్రం ‘స్పిరిట్’. తాజాగా ఇప్పుడు నిర్మాత భూషణ్‌కుమార్ ‘స్పిరిట్’ గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం చెప్పుకొచ్చారు. బాలీవుడ్ మూవీ ‘భూల్ భూలయ్యా 3’ ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. “మా టీమ్ అంతా ప్రస్తుతం ‘స్పిరిట్’ పనుల్లోనే బిజీగా ఉన్నాం. అందులో నటించేవారిని ఇంకా ఫైనలైజ్ చేయలేదు. త్వరలోనే ఆ ప్రాసెస్‌ను ప్రారంభించనున్నాం. డిసెంబర్ చివరి కల్లా షూటింగ్ మొదలుపెట్టేందుకు ప్లాన్ చేస్తున్నాం. ఆ తర్వాత ఆరు నెలల గ్యాప్‌లోనే సందీప్ ‘యానిమల్ పార్క్’ను స్టార్ట్ చేశారు” అని చెప్పుకొచ్చారు. తాజాగా దీపావళి సందర్భంగా ‘స్పిరిట్’ మ్యూజిక్ పనులు మొదలయ్యాయంటూ మూవీ టీమ్ ఓ స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఆ వీడియోను ట్విట్టర్‌లో షేర్ చేశారు.




# రెండు పార్టులుగా ‘రామాయణం’

**బలగం టీవీ, హైదరాబాద్**

రామాయణం సినిమా రెండు పార్టులుగా తీసుకురాబోతునట్టు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ సినిమా రెండు పార్టులుగా రాబోతోందని.. ఫస్ట్ పార్ట్‌ను దీపావళి కానుకగా 2026లో అలాగే రెండో పార్టును దీపావళి కానుకగా 2027లో తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేసింది. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# ఏపీ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట..
## కేసు కొట్టేసిన న్యాయస్థానం

**బలగం టీవీ, హైదరాబాద్**

హీరో అల్లు అర్జున్ పిటిషన్ పై ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. అల్లు అర్జున్ పై ఉన్న కేసును కోర్టు కొట్టేసింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని నంద్యాల పోలీసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే కేసు కొట్టి వెయ్యాలనీ సినీ హీరో అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ హై కోర్టు బుధవారం తీర్పు ఇచ్చింది. అల్లు అర్జున్ పై ఉన్న కేసును హై కోర్టు కొట్టేసింది. అంతకు ముందు ఎఫ్ ఐ ఆర్ అధారంగా తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇచ్చిన హై కోర్టు.. ఇప్పుడు కేసును కొట్టివేసింది.